వైఎస్సార్ అందరివాడు





కొత్తవలస: పార్టీ నాయకులతో కలిసి పేదలకు రొట్టెలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు, వెలమ కార్పొరేషన్ చైర్మన్ నాయుడుబాబు



శృంగవరపుకోట: ఎస్.కోట శ్రీనివాస థియేటర్ వద్ద రాజన్నకు నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ రఘురాజు, తదితరులు



చీపురుపల్లి: వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎంపీ బెల్లాన చంద్రశేఖర్



బొండపల్లి: వైఎస్సార్ విగ్రహం వద్ద జోహార్ వైఎస్సార్ అంటూ నినదిస్తున్న ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య, నాయకులు

మహానేత, దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖరరెడ్డి జయంతిని చీపురుపల్లి, గజపతినగరం, శృంగవరపుకోట నియోజకవర్గాల్లో శనివారం ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ విగ్రహాలు, చిత్రపటాలకు వైఎస్సార్‌సీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన సేవలను కొనియాడారు. – సాక్షి, నెట్‌వర్క్

- చీపురుపల్లి పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయ ఆవరణ, మెరకముడిదాంలోని వైఎస్సార్ విగ్రహానికి జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వి.సూర్యనారాయణరాజు, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ఎస్.వి.రమణరాజు, నాయకులు తాడ్డివేణుగోపాలరావు, కొట్లవిశ్వేశ్వరరావు, కె.గుర్రాజు, బూర్లె నరేష్‌కుమార్, పప్పల కృష్ణమూర్తి తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మెరకముడిదాం కేజీబీవీ బాలికలకు పెన్నులు, చాక్లెట్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు.
- గరివిడి పట్టణంలో వైఎస్సార్ విగ్రహం వద్ద నిర్వహించిన వేడుకల్లో జెడ్పీ చైర్మన్ శ్రీనివాసరావు, జెడ్పీటీసీ వాకాడ శ్రీనివాసరావు, ఏఎంసీ మాజీ చైర్మన్ మీసాల విశ్వేశ్వరరావు, మాజీ ఎంపీపీ కొణిశ కృష్ణంనాయుడు, పీఏసీఎస్ అధ్యక్షుడు ఎలకల అప్పలనాయుడు, నాయకులు పొన్నాడ కుమార్, బమ్మిడి అప్పలస్వామి, లెంక శ్రీరాములు, ముల్లు రాంబాబు,కుమార్, కాంతారావు తదితరులు పాల్గొన్నారు.
- బొండపల్లిలోని బజారు సెంటర్‌లో వైఎస్సార్ విగ్రహానికి ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య క్షీరాభిషేకం చేశారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.వి.ప్రభూజీ, ఎంపీపీ చల్లా చలంనాయుడు, జెడ్పీటీసీ రాపాక సూర్యప్రకాశరావు,వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఈదుబిల్లి కృష్ణ, మాజీ ఎంపీపీ బండారు బంగారం, మండల నాయకులు వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించారు.
- గజపతినగరం వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య ఆధ్వర్యంలో వైఎస్సార్ జయంతి నిర్వహించారు. స్థానిక ఏరియా ఆస్పత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు.వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.వి.ప్రభూజీ, జెడ్పీటీసీ గార తవుడు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బూడి వెంకటరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు కరణం ఆదినారాయణ, తదితరులు పాల్గొన్నారు.
- దత్తిరాజేరు మండలం ఆర్.రామచంద్రాపురంలో వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు కడుబండి రమేష్‌నాయుడు ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహనికి ఎంపీపీ గేదెల సింహాద్రిఅప్పలనాయడు, వైస్ ఎంపీపీలు బమ్మిడి అప్పలనాయుడు, మిత్తిరెడ్డి రమేష్, పార్టీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు మంత్రి అప్పలనాయుడు పాలాభిషేకం చేశారు.
- కొత్తవలస కూడలిలోని వైఎస్సార్ విగ్రహానికి ఎస్.కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు,రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ నెక్కలి నాయుడుబాబు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు ఒబ్బిన నాయుడు, ఎంపీపీ నీలంశెట్టి గోపెమ్మ, వైస్ ఎంపీపీ కర్రి శ్రీను, పీఏసీఎస్ అధ్యక్షుడు గొరపల్లి శివ, పార్టీ నాయకులు నివాళి అర్పించారు. అనంతరం వృద్ధులకు రొట్టెలు పంపిణీ చేశారు.
- లక్కవరపుకోట మండలంలోని భీమాళిలో వైఎస్సార్ విగ్రహానికి వైస్ ఎంపీపీ శ్రీనురాజు, సర్పంచ్, ఉప సర్పంచ్‌లు కొయ్యాన కృష్ణ, గణేష్ పూలమాలలు వేసి నివాళులర్పించారు.
- శృంగవరపుకోటలోని దేవీ జంక్షన్, శ్రీనివాసథియేటర్ వద్ద వైఎస్సార్ విగ్రహాలకు ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు, జెడ్పీటీసీ వెంకటలక్ష్మి, వైస్ ఎంపీపీ సుధారాజు తదితరులు క్షీరాభిషేకం చేసి, పూలమాలలు వేసి నివాళులర్పించారు.
- వేపాడలో వైఎస్సార్ విగ్రహానికి మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు ముమ్మలూరి జగ్గుబాబు, ఎంపీపీ దొగ్గ సత్యవంతుడు, జెడ్పీటీసీ ఎస్.అప్పారావు, నెడ్‌క్యాప్ డైరెక్టర్ పద్మావతి, ఉత్తరాంధ్ర పంచాయతీరాజ్ కన్వీనర్ ఎం.సత్యనారాయణ, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు నిరుజోగి వెంకటరావు, వైస్ ఎంపీపీ అడపా ఈశ్వరరావు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాలాభిషేకం చేసి కేక్ కట్ చేశారు.
- జామి రామాలయం సెంటర్‌లో వైఎస్సార్ విగ్రహం వద్ద వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ గొర్లె రవికుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ఎంపీపీ సబ్బవరపు అరుణ, జెడ్పీటీసీ గొర్లె సరయు, డీసీసీబీ డైరెక్టర్ పాంద్రంకి సంజీవి, మాజీ ఎంపీపీ కాకర్లపూడి సూరిబాబురాజు, రాష్ట్ర గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ డైరెక్టర్ చలుమూరి సత్యారావు, తదితరులు పాల్గొన్నారు.
- జామి మండల జాగరం గ్రామంలో వైఎస్సార్ విగ్రహనికి ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు, స్థానిక సర్పంచ్ వసి పార్వతి తదితరులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు.
- చీపురుపల్లి పట్టణంలోని గాంధీ బొమ్మ కూడలిలోని వైఎస్సార్ విగ్రహానికి పీఆర్‌టీయూ జిల్లా సంఘం నాయకులు, మాజీ ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులునాయుడు పూలమాలలు వేసి నివాళులర్పించారు.
- గంట్యాడ మండలం కొఠారు బిల్లి జంక్షన్‌లో వైఎస్సార్ విగ్రహానికి జెడ్పీటీసీ వర్రి నరసింహమూర్తి, జిల్లా వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పీరుబండి జైహింద్ కుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు.